తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, జనవరి 19, 2026 | సంపుటి-2 సంచిక-30 పేజీలు-7
The Largest Readers Local Digital Daily

# హత్య కేసు నిందితుడి అరెస్ట్

- పండగపూట మద్యం మత్తులో హత్య
- ఇరువై రెండు రూపాయల కోసం స్నేహితుడిని హత్య చేసిన వైనం

తూప్రాన్ జనవరి 18 సిరి న్యూస్ : చేగుంట మండల్ అనంతసాగర్ శివారులో ఉన్న సప్తగిరి ఫార్మా కంపెనీలో డైలీ లేబర్ గా పనిచేస్తూ ఒకే రూమ్ లో నివసిస్తున్న ఇద్దరు స్నేహితుల మధ్య ఘర్షణ హత్యకు దారితీసింది.. ఈనెల 15న అనంతసాగర్ గ్రామ శివారులో ఇద్దరు మిత్రులు మద్య సేవించారు.. మధ్య కేవలం ఇరువై రెండు రూపాయల విషయమై గొడవ జరిగింది.. మహేష్ కుమార్ బర్మాకు ఇవ్వాల్సిన డబ్బులు మహమ్మద్ సిరాజ్ ఎంతకీ ఇవ్వకపోవడంతో ఆవేశంలో తలపై బండ రాయితో కొట్టడంతో అక్కడే మహమ్మద్ సిరాజ్ మృతి చెందాడు..

5






# కాంగ్రెస్‌లో అసమ్మతి సెగ

- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి ఝలక్
- త్వరలో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో చేరనున్న కాంగ్రెస్ లీడర్స్
- ఇప్పటికే కేటీఆర్ ను కలిసిన అసమ్మతి లీడర్స్
- ఎమ్మెల్యే ను గెలిపిస్తే కనీస గౌరవం లేదని ఆవేదన
- భజన బ్యాచ్ కే కాంగ్రెస్ లో ప్రియారిటీ
- ఆత్మాభిమానం చంపుకొని ఉండలేమంటున్న కాంగ్రెస్ అసమ్మతి నేతలు
- అధిష్టానం చోరవ తీసుకుంటే బల్దియా పై ఎగరేది కాంగ్రెస్ జెండానే
- లేదంటే గులాబీ జెండా ఎగరడం ఖాయమంటున్నా రాజకీయ విశ్లేషకులు

3

మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్ని రాజకీయ పార్టీల నేతల సమక్షంలో వార్డుల రిజర్వేషన్లు, కులాల రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్ల ను ఇప్పటికే ఖరారు చేశారు. రెండు రోజుల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయనే చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే ఆయా వార్డుల్లో రిజర్వే షన్ లకు అనుగుణంగా ఆయా వార్డుల్లో ప్రచారం సైతం మొదలు పెట్టారు. దూర ప్రాంతాల్లో ఉండే కుటుంబాలకు ఫోన్లు సైతం చేశారు. అయితే మున్సిపల్ ఎన్నికలవేళ కాంగ్రెస్ పార్టీకి అసమ్మతి భయం పట్టుకుంది. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త, కాంగ్రెస్ సీనియర్ నేత చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను సైతం కలిసి వచ్చినట్లు సమాచారం. తన అనుచరులతో రెండుమూడు రోజుల్లో మాజీ మంత్రి హరీష్ రావ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చేయిచ్చి కారు ఎక్కేందుకు రెడీ అవుతోన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధిష్టానం చోరువ తీసుకోని వారిని నిలువరించగలిగితే మెదక్ బల్దియా పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయంగా కని పిస్తోంది. లేదంటే గులాబీ జెండా ఎగిరే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేష కులు భావిస్తున్నారు.

ప్రత్యేక ప్రతినిధి, (సిరి న్యూస్)

# వనదుర్గకు జనహారతి

## మంజీరా తీరం...భక్త జనసంద్రం

- ఏడుపాయలలో భక్తిశ్రద్ధలతో మాఘస్నానాలు
- దర్శనం కోసం బారులు తీరిన జనాలు
- ప్రత్యేక పూజలు, బోనాలు, మొక్కుల సమర్పణ
- ఐదు కిలోమీటర్ల వరకు నిలిచిపోయిన వాహనాలు
- భక్తులు ఇబ్బంది పడ్డ భక్తులు

2



రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. మాఘ అమావాస్య సందర్భంగా రాష్ట్రం నుండే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయాన్నే ఐదు గంటలకు ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఏడుపాయల్లోని మంజీరా నది పాయల్లో, ఘనపూర్ ఆనకట్ట వద్ద ఏర్పాటు చేసినటువంటి షవర్ల వద్ద భక్తులు పుణ్యస్నానాలు చేసి దుర్గామాతను దర్శించుకున్నారు. పలువురు భక్తులు బోనాలు తీసి, ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. 250 మంది పోలీసులతో బందోబస్త్ ఏర్పాటు చేశారు.. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ బందోబస్తును పరిశీలించారు.

\- కొల్చారం, (సిరి న్యూస్)



4

# మాఘమాసం ఎప్పుడు పోతుందో!

- విరహ వేదనలో పెండ్లి కావాల్సిన జంటలు
- మూఢాలతో అన్ని శుభకార్యాలకు బ్రేక్
- ఫిబ్రవరి 17 వరకు ముహూర్తాలేవ్
- కళతప్పిన షాపింగ్.. సందడిలేని ఫంక్షన్ హాల్స్
- పురోహితులు, బాజాభజంత్రీలకూ కష్టకాలం
- పూలు, డెకరేషన్, క్యాటరింగ్ వ్యాపారాలకూ గండి





# వనదుర్గకు జనహారతి

## మంజీరా తీరం...భక్త జనసంద్రం

- ఏడుపాయలలో భక్తిశ్రద్ధలతో మాఘస్నానాలు
- దర్శనం కోసం బరులు తీరిన జనాలు
- ప్రత్యేక పూజలు, బోనాలు, మొక్కుల సమర్పణ
- ఐదు కిలోమీటర్ల వరకు నిలిచిపోయిన వాహనాలు
- భక్తులు ఇబ్బంది పడ్డ భక్తులు

తెలంగాణలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున జనం మాఘ అమావాస్య సందర్భంగా పుణ్య స్నానాలు చేసేందుకు ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వస్తూపోతూ ఉంటారు ఆదివారం మాఘ మాఘ అమావాస్య కావడంతో దుర్గమ్మ తల్లిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున జనాలు రావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వెళ్లడానికి సులువుగా ఉండడంతో ఎక్కువమంది భక్తులు ఇక్కడి నుండి రాకపోకలు కొనసాగిస్తూ ఉన్నారు భక్తుల తాకిడి ఎక్కువ కావడం వల్ల ట్రాఫిక్ పెద్ద ఎత్తున ఆగిపోవడంతో కొందరు భక్తులు అమ్మవారి దర్శనం కాకుండా అని వెనుతిరి గారు భక్తులు పెద్ద సంఖ్యలో రావడం అధికారులు తక్కువ అంచనా వేయడంతో పోలీస్ శాఖ అనుకున్న స్థాయిలో సేవలు చేయలేకపోయారు మాఘ అమావాస్య సందర్భంగా వచ్చిన భక్తులు మంజీరా నదిలో పుణ్య స్థానాలు ఆచరించారు సమ్మక్క సారక్క జాతరలు ఉన్నప్పటికీ భక్తుల సందడి ఎక్కువ ఉండడం పట్ల ఇంతమంది భక్తులు వస్తారని అనుకోలేదని కొందరు అధికారులు అభిప్రాయపడ్డారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా మెదక్ రూరల్ సీఐ జార్జ్ స్థానిక ఎస్సై పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అక్కడే ఉండి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూశారు.

### బోనాల ఊరేగింపు

డప్పు చప్పుళ్లు.. మేళ తాళాలతో పోతరాజు నృత్యాల నడుమ భక్తులు అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. తలనీలాలు, బోనాలు సమర్పించి, మేకపోతులను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

### పుణ్యస్నానాలకు మంజీరా పరవళ్లు

మాఘ అమావాస్య పుణ్యస్నానాలకు మంజీరా నీరు వదలదడంతో భక్తులు తండోప తండాలుగా వస్తున్నారు. మంజీరా జలాల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. సంతాన గుండంలో పిల్లలు లేని జంటలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వేలాది మంది భక్తులు ఆలయానికి వచ్చుంటారని అంచనా. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

### పుణ్యస్నానాలకు షవర్ల ఏర్పాటు

అమ్మవారి ఆలయం ప్రధాన ద్వారం పక్కనే నీటిషవర్లు బిగించి భక్తులకు జల్లుస్నానాల సౌకర్యాన్ని కల్పించారు. ఘణపురం ఆనకట్ట నుంచి  అమ్మవారి ఆలయం వరకు వెళ్లే పాయ, ఇటీవల మంజూరైన రోడ్డు మార్గన వచ్చిన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు.

**మంజీరా తీరం భక్తజనసంద్రంగా మారింది. మాఘ అమావాస్య పురస్కరించుకుని పుణ్యస్నానాల కోసం భక్తులు ఆదివారం ఏడుపాయలకు పోటెత్తారు. ఉదయం అంతంత మాత్రంగా ఉన్నా మధ్యాహ్నం నుంచి ఏడుపాయల మాఢవీధులన్నీ జనసంద్రమయ్యాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు ఒడిబియ్యం, తలనీలాలు, బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు.**

కొల్చారం , (సిరి న్యూస్)









# కాంగ్రెస్‌లో అసమ్మతి సెగ

## హస్తం వీడి కారెక్కేందుకు సిద్ధమైన నాయకులు

- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి ఝలక్
- త్వరలో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో చేరనున్న కాంగ్రెస్ లీడర్స్
- ఇప్పటికే కేటీఆర్ ను కలిసిన అసమ్మతి లీడర్స్
- ఎమ్మెల్యే ను గెలిపిస్తే కనీస గౌరవం లేదని ఆవేదన
- భజన బ్యాచ్ కే కాంగ్రెస్ లో ప్రియారిటీ
- అత్మాభిమానం చంపుకొని ఉండలేమంటున్న కాంగ్రెస్ అసమ్మతి నేతలు
- అధిష్టానం చోరవ తీసుకుంటే బల్దియా పై ఎగరేది కాంగ్రెస్ జెండానే
- లేదంటే గులాబీ జెండా ఎగరడం ఖాయమంటున్నా రాజకీయ విశ్లేషకులు

**మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్ని రాజకీయ పార్టీల నేతల సమక్షంలో వార్డుల రిజర్వేషన్లు, కులాల రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్ల ను ఇప్పటికే ఖరారు చేశారు. రెండు రోజుల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయనే చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే ఆయా వార్డుల్లో రిజర్వేషన్ లకు అనుగుణంగా ఆయా వార్డుల్లో ప్రచారం సైతం మొదలు పెట్టారు. దూర ప్రాంతాల్లో ఉండే కుటుంబా లకు ఫోన్లు సైతం చేశారు. అయితే మున్సిపల్ ఎన్నికలవేళ కాంగ్రెస్ పార్టీకి అసమ్మతి భయం పట్టుకుంది. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త, కాంగ్రెస్ సీనియర్ నేత చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను సైతం కలిసి వచ్చినట్లు సమాచారం. తన అనుచరులతో రెండుమూడు రోజుల్లో మాజీ మంత్రి హరీష్ రావ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చేయిచ్చి కారు ఎక్కేందుకు రెడీ అవుతోన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధిష్టానం చోరువ తీసుకోని వారిని నిలువరించగలిగితే మెదక్ బల్దియా పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయంగా కనిపిస్తోంది. లేదంటే గులాబీ జెండా ఎగిరే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.**

**ప్రత్యేక ప్రతినిధి, జనవరి 18 (సిరి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల ముందు అధికార కాంగ్రెస్ పార్టీకి ఝలక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ అసమ్మతి నేతలు రెడీ అవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ ఎమ్మెల్యే గా మైనం పల్లి రోహిత్ రావ్ ను కష్టపడి గెలిపిస్తే రెండేండ్లు దాటినా తమకు కనీస గౌరవం ఇవ్వలేదని అసమ్మతి నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లలో ఎమ్మెల్యే కు ఎలాంటి అభివృద్ధి పనులు కూడా అడగలేదని, మెదక్ పట్టణా నికి వచ్చినప్పుడు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ ఎన్నికలవేళ ఏ వార్డులో ఎవరిని బరిలోకి దింపుదాం. ఎవరు గెలుస్తారనే సంప్రదింపులు కూడా చేయలే దని, వారికీ ఇష్టమొచ్చిన లీడర్లకు బి ఫామ్ లు ఇస్తామంటూ హామీలు ఇస్తున్నారని వారు వాపోతున్నారు. ఏండ్ల తరబడి కాంగ్రెస్ పార్టీలో ఉన్న లీడర్లను కాదని ఎమ్మెల్యే ఎన్నికల ముందు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇప్పడం పట్ల కాంగ్రెస్ అసమ్మతి నేతలు గుర్రుగా ఉన్నారు. విలువ లేని చోట ఎందుకుంటా మని ఎదురు ప్రశ్నిస్తున్నారు.మా బలమేంతో ప్రజల్లోనే తేల్చుకుంటామని అల్టిమేటం ఇస్తున్నారు.గెలిచే అభ్యర్థులను వదిలేసి ఓడిపోయే నేతలకు బి ఫాం లు ఇచ్చేందుకు రెడీ అవుతుంటే తప్పని పరిస్థితుల్లో తమ దారి తాము చూసుకుంటున్నామని వారు తేల్చి చెబుతున్నారు



### భజన బ్యాచ్ కే ప్రియారిటి

మెదక్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీలోభజన బ్యాచ్ కే ప్రియారిటి ఉందని, పని చేసేవారికి విలువ లేదని పలువురు సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. మొన్నటికి మొన్న పంచాయితీ ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ లో ఉన్న వార్ మూలంగా సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులను ఇద్దరినీ ఎన్నుకోవడం రాష్ట్రంలో ఎక్కడైన జరిగిందా అని సీనియర్లు ప్రశ్నిస్తు న్నారు.జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మొదలు కొని మరికొందరు సీనియర్లు పార్టీ క్యాడర్ ను పట్టించు కోక పోవడంతో పార్టీ శ్రేణులంతా తీవ్ర అసహనం తో ఉన్నారనే చర్చ జిల్లాలో జోరుగా సాగుతోంది.కాంగ్రెస్ శ్రేణుల కయ్యాలా మూలంగా సర్పంచ్ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గం లో మెజార్టీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది.ఆత్మభిమానం చంపుకొని కాంగ్రెస్ పార్టీ లో ఉండలేకపోతున్నమని అసమ్మతి నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రతికూల ఫలితాలు వచ్చే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. అధిష్టానం దృష్టి సారించి గులాబీ గూటికి చేరకుండా ఆపాలని కాంగ్రెస్ పార్టీ అభిమానులు అభిపాయపడు తున్నారు.కాంగ్రెస్ పార్టీ వీడకుండా అసమ్మతి నేతలను ఆపితే మెదక్ బల్దియా పై కాంగ్రెస్ జెండా ఎగురవేసే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి.లేదంటే గులాబీ జెండా ఎగిరే అవకాశాలు సైతం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఇప్పటికే కేటీఆర్ ను కలిసిన కాంగ్రెస్ అసమ్మతి నేతలు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మెదక్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త, కాంగ్రెస్ సీనియర్ నేత కొండన్ సురేందర్ గౌడ్ ఇటీవల హైదరాబాద్ లో కలిసినట్లు సమాచారం. తన అనుచరులకు టికెట్లు ఇవ్వాలని కోరడంతో కేటీఆర్ సానుగులంగా స్పందిం చినట్లు తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో మెదక్ లో భారీ ర్యాలీతో మాజీ మంత్రి హరీష్ రావ్ సమక్షంలో గులాబీ గూటికి చేరే అవకాశాలు ఉన్నాయి.మెదక్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండటంతో మెదక్ పై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావ్ లు స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో ఈ సారి ఎన్నికలు మరింత రసవత్తరంగా సాగే అవకాశాలు మెరుగ్గా ఉన్నట్లు జోరుగా చర్చ జరుగుతోంది.



# మాఘమాసం ఎప్పుడు పోతుందో!

- విరహ వేదనలో పెండ్లి కావాల్సిన జంటలు
- మూఢాలతో అన్ని శుభకార్యాలకు బ్రేక్
- ఫిబ్రవరి 17 వరకు ముహూర్తాల్లేవ్
- కళతప్పిన షాపింగ్.. సందడిలేని ఫంక్షన్ హాల్స్
- పురోహితులు, బాజాభజంత్రీలకూ కష్టకాలం
- పూలు, డెకరేషన్, క్యాటరింగ్ వ్యాపారాలకూ గండి



**మాఘమాసం ఎప్పుడొస్తుందో.. మౌనరాగాలు ఎన్నినాళ్లో..' ఇది పెండ్లి సందడిలో పాడుకునే పాట. కానీ, ఈసారి పెండ్లి కావలసిన జంటలు మాత్రం అందుకు విరుద్ధంగా 'మాఘమాసం ఎప్పుడు పోతుందో..' అంటూ విరహ గీతాలు పాడుకుంటున్నాయి! పెండ్లిళ్ల మాసంగా పేరొందిన మాఘమాసం ముగిసే వరకూ ఈసారి ముహూర్తాలు లేవంటూ పండితులు బాంబ్ పేల్చడమే ఇందుకు కారణం. సాధారణంగా కార్తీకం, మార్గశిరంలో సగం వరకు, ఆ తర్వాత తిరిగి పుష్య, మాఘమాసాల్లో అనగా.. డిసెంబర్ 15 వరకు, తిరిగి జనవరి చివరి వారం నుంచి ఫిబ్రవరి, మార్చి రెండో వారం వరకు కూడా పెండ్లి సందడి కొనసాగుతూ ఉంటుంది. కానీ, ఈ ఏడాది భిన్నమైన పరిస్థితి ఏర్పడింది. 2025 నవంబర్ 26 నుంచి 2026 ఫిబ్రవరి 17వ తేదీ వరకు శుక్రమౌఢ్యమి ఉన్నదని, ఇది శుభకార్యాలకు మంచిది కాదని తెలంగాణ విద్వత్సభ నిర్ణయించింది. మరోవైపు, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పంచాంగం కూడా శుక్రమౌఢ్యమి 2025 నవంబర్ 30న ప్రారంభమై, 2026 ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతుందని పేర్కొన్నది. చాలా అరుదుగా మాఘ మాసంలో ఇటువంటి పరిస్థితి వస్తుందని పండితులు చెప్తున్నారు.**

(పటాన్ చెరు, సిరి న్యూస్)

## మౌఢ్యమిలోనే మాఘం!

విశ్వావసు నామ సంవత్సరంలో నవంబర్ 26 మార్గశిర శుద్ధ దశమి నుంచి 2026 ఫిబ్రవరి 17వ తేదీ మాఘ బహుళ అమావాస్య వరకు శుక్ర మౌఢ్యమి ఉండటంతో మాఘమాసం వెళ్లిపోతున్నది. దీంతో శుభ కార్యాలకు బ్రేక్ పడింది. ఫాల్గుణ మాసంలో 2026 ఫిబ్రవరి 19 నుంచి మార్చి 11వ తేదీలోపే కొన్ని ముహూర్తాలున్నాయి. మార్చి19 తరువాత ఉగాది, శ్రీరామ నవమి పండుగలు వెళ్లిన తర్వాత గానీ పెండ్లి ముహూర్తాలులేవు. తెలుగు సంవత్సరాల్లో అప్పుడప్పుడు శూన్య, అధికమాసాలు రావడం వల్ల ఇటువంటి పరిస్థితి తలెత్తుతుంది.మూఢాల్లో పెండ్లి వంటి శుభకార్యాలు చేయరు కనుక ఈ సంవత్సరం శుక్ర మౌఢ్యమి కారణంగా మూఢం ముగిసే వరకు అంటే మాఘమాసం వెళ్లి పోయి, ఫాల్గుణ మాసం ఆరంభం వరకు కొత్తగా పెండ్లి చేసుకోవాలనుకునేవారు, ఇతర శుభకార్యాలు చేసుకోవాలనుకున్నవారు ఆగాల్సిందేనని పండితులు చెప్తున్నారు. నిశ్చితార్థాలు, పెండ్లిళ్లు, గృహప్రవేశాలు, ఇతర శుభకార్యాలు జరుపుకునే వారు మౌఢ్యమి ముగిసే వరకు వేచి ఉండకతప్పని పరిస్థితి ఏర్పడింది. రథ సప్తమి, వసంత పంచమి, మాఘ పౌర్ణమి వంటి తిథులు కూడా మూఢంలో కలిసి పోవడంతో గృహ ప్రవేశాలకు కూడా ప్రతికూలత ఏర్పడింది.

## బిజినెస్ డల్!

మూఢం కారణంగా శుభకార్యాలకు బ్రేక్ పడటంతో ఫంక్షన్ హాల్స్, కల్యాణ మండపాలు బోసి పోతున్నాయి. శుభకార్యాల మీద ఆధార పడ్డ పురోహితులు, డెకరేషన్, షామియానా, టెంట్ సామగ్రి నిర్వాహకులు, వంట మాస్టర్లు, బాజా భజంత్రీలు, వీడియో, ఫొటోగ్రాఫర్లకు దాదాపు రెండున్నర నెలల పాటు ఉపాధికి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. వీరికే కాకుండా చిరు వ్యాపారులైన గ్రీటింగ్ లెటర్స్, క్యాటరింగ్ బాయ్స్, బ్యుటీషియన్స్, మెహిందీ ఆర్టిస్టుల ఉపాధి కూడా దెబ్బ తింటున్నది. పెండ్లిళ్లు, ఇతర శుభకార్యాల కోసం కొత్తబట్టలు, బంగారు ఆభరణాలు, ఇతర సామగ్రి కొనుగోళ్లన్నీ మందగించాయి.గత సంవత్సరం ఒక్క ఫిబ్రవరి లోనే హైదరాబాద్ నగరంలో సుమారుగా 20 వేల జంటలు ఒక్కటయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ చివరి నుంచి ఫిబ్రవరి మధ్యలో సుమారు మూడు లక్షల పెండ్లిళ్లు జరిగినట్టు అంచనా. మరోవైపు, డిసెంబర్ లో ఎన్నారైలు కూడా స్వదేశానికి వచ్చి వివాహం చేసుకుని తిరిగి వెళ్లి పోవడానికి షెడ్యూల్ తయారుచేసుకుంటారు. కానీ, ఈసారి ముహూర్తాలు లేకపోవడంతో ఎన్నారైలు తమ పరిస్థితిపై ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం అమెరికా లాంటి దేశాల్లో ఉన్న పరిస్థితుల్లో తాము వచ్చి వెళ్లాలన్నా కూడా కష్టమేనని, ముహూర్తాలు మళ్లీ మొదలయ్యే నాటికి పరిస్థితి కొంత సర్దుబాటు అవుతుందేమోనని ప్రవాస భారతీయ యువతీ యువకులు తల్లిదండ్రులు భావిస్తున్నారు.

## బేరాల్లేవ్.. ఇన్ని రోజులు ఎప్పుడూ లేదు

పెండ్లిళ్ల సీజన్ ఉంటేనే పూల వ్యాపారులకు సంపాదన. ముహూర్తాలు ఉంటేనే పూలకు డిమాండ్. అయ్యప్ప సీజన్‌లో గిరాకీ సాధారణ స్థాయిలో ఉంటుంది తప్ప.. పెండ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు ఉన్నంత గిరాకీ ఉండదు. ఈసారి మూఢాలు మూడు నెలలు ఉన్నాయంటున్నారు. దీంతో పెండ్లిళ్లు, శుభకార్యాలు లేకపోవడంతో బేరాలు రావడం లేదు. చేతిలో పనిలేకపోతే పైసలు లేక మాకందరికీ ఇబ్బందే. ఎక్కడెక్కడినుంచో వచ్చి ఇక్కడ పూలు కొనుక్కొనిపోతారు. గత నెల నుంచే బేరాలు తగ్గిపోయాయి. ఏదో నామ్‌కే వాస్తే నడిపిస్తున్నం. డెకరేషన్లు కూడా లేవు. మూడు నెలల గ్యాప్ వస్తే ఎట్ల నడిపించాల్నో తెలుస్త లేదు.

**ఎండీ అక్తర్, పూలవ్యాపారి, పటాన్ చెరు**



## మూడు నెలల పాటు కష్టమే

శుభకార్యాలు నిర్వహించాలంటే గురుబలం, శుక్ర బలం బాగా ఉండాలి. కానీ, మౌఢ్యమి సమయంలో ఈ రెండు గ్రహాలు తమ బలాన్ని కోల్పోతాయి. అందుకే, శుభకార్యాలకు మౌఢ్యమి మంచిది కాదు. దేవాలయ ప్రతిష్ఠలు, ఉపనయనాలు, వివాహాలు, శంకుస్థాపన వంటి శుభకార్యాలు సహజంగా ఉత్తరాయణ పుణ్యకాలంలో మాఘ, ఫాల్గుణ, వైశాఖ మాసంలో ఆచరించాలన్నది శాస్త్రప్రమాణం. అయితే, ఈసారి మౌఢ్యమి రెండున్నర నెలలపాటు రావడంతో దాదాపు మూడు నెలల పాటు మాకు పనిలేదు. మౌఢ్యమి ఉన్నందున మంచిరోజులు వచ్చేవరకు ఏవో చిన్నచిన్న కార్యక్రమాలు తప్ప పెద్ద కార్యాల్లేవు. ఇది ఆర్థికంగా కొంచెం కష్టంగానే ఉంటుంది.

**గుడి చంద్ర శేఖర్, పురోహితుడు, పెద్ద శంకరం పేట**

## మూడు నెలలు మెయింటెనెన్స్ కష్టమే

మూడు నెలల వరకు మంచిరోజులు లేవంటున్నారు. శుభకార్యాలు ఏమీ జరగవు. వ్యాపారం మొత్తం పడిపోతున్నది. టెంట్‌హౌస్ నడవడమే కష్టమవుతున్నది. ఫంక్షన్‌హాల్స్ ఈ మూడునెలలు ఖాళీగా ఉండాల్సిందే. ఈ సమయంలో నెలకు రూ.20 వేల నుంచి రూ.60 వేలపైచిలుకు నష్టం వస్తుంది. మెయింటెనెన్స్ చార్జీలు కూడా రావు. మడిగల కిరాయి కట్టాలి. ఫంక్షన్‌హాల్‌లో పనిచేసేవాళ్లకు నెలజీతాలివ్వాలి. బిజినెస్ మీద తీసుకున్న లోన్ల ఈఎంఐలు కట్టాలి. కష్టంగానే ఉన్నది.

**సుధాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్ యజమాని, బచ్చు గూడెం పటాన్ చెరు.**

# కేతకిలో మాఘ అమావాస్యతో భక్తుల సందడి

**ఝరాసంగం జనవరి 18 సిరి న్యూస్:** ఝరాసంగం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర దేవాలయానికి ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి దర్శించుకున్నారు. మాఘ అమావాస్య, ఆదివారం సెలవు కలిసి కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, మాఘ అమావాస్య పవిత్రమైన తిథి కావడంతో భక్తులు అమృత గుండంలో స్నానాలు ఆచరించి పార్వతీ సమేత సంగమేశ్వర స్వామివారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానికి సుమారుగా 5 గంటల సమయం పట్టింది. మహిళా భక్తులు పొగడ చెట్టు కింద దీపాలు వెలిగించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ అధికారులు స్వామివారి భక్తులకు స్పర్శ దర్శనాన్ని, అభిషేకాలు, అర్చనలను, కుంకుమార్చనలు నిలిపివేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప, దేవస్థానం చైర్మన్ చంద్రశేఖర్, ఎస్.ఐ క్రాంతి కుమార్ సిబ్బందితో పూర్తిస్థాయి ఏర్పాట్లు పర్యవేక్షించారు.









# హత్య కేసు నిందితుడి అరెస్ట్

- పండగపూట మద్యం మత్తులో స్నేహితుడిని ఇరువై రెండు రూపాయల కోసం హత్య చేసిన స్నేహితుడు



**తూప్రాన్ జనవరి 18 సిరి న్యూస్ :** చేగుంట మండల్ అనంతసాగర్ శివారులో ఉన్న సప్తగిరి ఫార్మా కంపెనీలో డైలీ లేబర్ గా పనిచేస్తూ ఒకే రూమ్ లో నివసిస్తున్న ఇద్దరు స్నేహితుల మధ్య ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం సమయంలో అనంతసాగర్ గ్రామ శివారులోని ఒక చింత చెట్టు కింద మద్యం సేవిస్తూ ఇద్దరు మిత్రుల మధ్య కేవలం ఇరువై రెండు రూపాయల విషయమై మహమ్మద్ సిరాజ్ మహేష్ కుమార్ బర్మా కు ఇవ్వాల్సిన డబ్బులు కావాలని మహమ్మద్ సిరాజ్ ను పదేపదే అడగడంతో గొడవగా మారి మహేష్ కుమార్ బర్మా ఆవేశంలో మహమ్మద్ సిరాజ్ తలపై పక్కనే ఉన్న బండ రాయి తో బలంగా కొట్టడంతో అక్కడే మహమ్మద్ సిరాజ్ చనిపోవడంతో అక్కడి నుండి మహేష్ కుమార్ బర్మా అత్యా స్థలం నుండి పరారు కాగా మహమ్మద్ సిరాజ్ రూమ్ మెంట్ రవికుమార్ కోల్ చేగుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి హత్య కేసు స్పెషల్ ఆఫీసర్ గా తూప్రాన్ సిఐ రంగాకృష్ణ చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అత్య జరిగిన రోజు వివరాలు స్వీకరించగా తన స్నేహితుడు మహేష్ కుమార్ బర్మా హత్యకు కారణమని గుర్తించిన పోలీసులు ఉత్తరప్రదేశ్ కు లారీలో పారిపోతున్న మహేష్ ను అదుపులోకి తీసుకొని విచారించగా మద్యం మత్తులో కేవలం డబ్బుల విషయం లో మాట మాట పెరిగి హత్యకు దారి తీసింది అని మహేష్ కుమార్ బర్మా పోలీసులకు తెలిపాడు ఇద్దరూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దినసరి కూలీలు హత్య చేసిన మహేష్ కుమార్ బర్మా వయసు 23 సంవత్సరాలు హత్యకు గురైన మహమ్మద్ సిరాజ్ 33 సంవత్సరాల వయసు ఉన్నవారు తూప్రాన్ డిఎస్ పి కార్యాలయంలో వివరాలు వెల్లడించారు హత్య కేసును చేదించిన తూప్రాన్ఎ సిఐ రంగాకృష్ణ చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బంది అధికారులను అభినందించిన తూప్రాన్ డిఎస్ పి నరేందర్ గౌడ్ ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి రివార్డును ఇవ్వడం జరుగుతుందని డి ఎస్ పి నరేందర్ గౌడ్ తెలిపారు

## ఆరో వార్డు స్వతంత్ర అభ్యర్థిగా యువ నాయకురాలు

- మీ ఇంటి ఆడ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి
- జెల్ల అశ్విని



**అందోల్ జనవరి 18 (సిరి న్యూస్):** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆరో వార్డ్ స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి , యువ నాయకురాలు జెల్ల అశ్విని బరిలో ఉంటున్నానని ఆమె తెలియజేశారు. మీ ఇంటి బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అని యువ నాయకురాలు అన్నారు. మోసపూరిత మైన పార్టీలకు నమ్మకుండా అవకాశం ఇవ్వండి, మీ ఇంటి ఆడ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆదరించండి జెల్ల అశ్విని అన్నారు.

## గజ్వేల్ –ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఓటర్ల జాబితాలో అవకతవకలు

- మున్సిపల్ అధికారుల తీరుపై న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్న కమ్మరి శ్రీనివాస్



**గజ్వేల్ జనవరి 18(సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఓటర్ల జాబితా తయారీ, వార్డుల విభజన, కొత్త ఓటర్ల నమోదు మరియు సవరణల ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు చోటుచేసుకున్నాయని 6వ వార్డు బీజేపీ నాయకులు కమ్మరి శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల దృశ్య విడుదల చేసినటువంటి ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందని ఓటర్ల ఇల్లు ఒక వార్డులో ఉంటే ఓట్లు ఇంకో వార్డులో రావడం, చనిపోయిన వ్యక్తులను జాబితాలో ఇంకా కొనసాగించడం, ఒకే కుటుంబ సభ్యుల ఓట్లు వేరువేరు వార్డులలో నమోదు కావడం జరిగిందని ఇది ముమ్మాటికి అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని బడుగు, బలహీన వర్గాల బలోపేతం, సమాన హక్కుల కల్పన కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ గత ప్రభుత్వ నాయకులు మరియు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల ఒత్తిడులకు లోబడి అధికారులు పనిచేస్తూ అధికారా దుర్వినియోగానికిపాల్పడుతున్నారని ఈ విధమైన వైఖరి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు .గజ్వేల్ లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను ఓర్చుకోలేని అధికార పార్టీ గత ప్రభుత్వానికి చెందిన కొందరు నాయకులు, బీజేపీపై అణిచివేత ధోరణిని అవలంబిస్తున్నారని . ఈ అవకతవకలపై న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసి, న్యాయం జరిగే వరకు తన పోరాటాన్ని కొనసాగిస్తానని కమ్మరి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ , స్వతంత్ర అభ్యర్థులు

- ఎవరైనా సరే వార్డు కి చెందిన వారై ఉండాలి
- ఆ వ్యక్తి నే గెలిపించుకుంటాం.
- 6వ వార్డు ప్రజల మంతనాలు

**అందోల్ జనవరి 18 (సిరి న్యూస్):** అందోల్ జోగిపేట మున్సిపల్లో 6వ వార్డ్ కౌన్సిలర్ బరిలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ,ఎవరు నిలిచిన ఆ వార్డ్ కి సంబంధించిన వ్యక్తి ఉండాలి అలాంటి వ్యక్తినే మేము గెలిపించుకుంటామని గ్రామ ప్రజలు వ్యక్త పరుస్తున్నారు. గత ప్రభుత్వంలో ఆరో వార్డు నుంచి సంబంధించిన వ్యక్తి కావాలని ఓటర్లు ఒక ఉద్దేశం తో ఆవ్యక్తిని గెలిపించుకున్నారు. ఇప్పుడు అదే ఉద్దేశంతో ఈ ఎన్నికల్లో కూడా గ్రామ ప్రజలు అదే ఎవ్వరైనా సరే ఆరో వార్డు కి సంబంధించిన వ్యక్తి ఉండాలి అని ఆరో వార్డు ప్రజలు వారి అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు..పార్టీకి సంబంధం లేకుండా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు సంబంధం లేకుండా ఎవరైతే ఆరోవార్డ్ నుంచి బరిలో ఉంటారో అలాంటి వ్యక్తికి ఓటు వేస్తామని గ్రామ ప్రజలు వారి సొంత అభిప్రాయాన్నీ ఒకరికి ఒకరు పంచుకుంటున్నారు.



# కొమురవెల్లి క్షేత్రంలో బందోబస్తు ఏర్పాట్లు

- పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

**గజ్వేల్ జనవరి 18(సిరి న్యూస్):** సిద్దిపేట జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతరను పురస్కరించుకుని, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఆదివారం సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాల్. ఏర్పాట్లను పర్యవేక్షించారు పర్యటనలో భాగంగా కమిషనర్ ఒగ్గు పూజారులతో మాట్లాడి, ఆలయ విశిష్టత, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను తెలుసుకొని. అనంతరం ఆలయ పరిసరాలు, క్యూ లైన్లు మరియు భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించి విధుల్లో ఉన్న పోలీసులు భక్తులతో సమన్వయంతో ఉంటూ, జాతరను ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి(ఎ ఆర్)సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ ఏసిపి నర్సింలు , స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ బానోతు రమేష్, ఎస్ఐ మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# గ్రామంలో స్వచ్ఛ భారత్ నిర్వహించిన యువ నాయకుడు పాంబండ శేఖర్

**వెల్దుర్తి, జనవరి 18,(సిరి న్యూస్):** ఊరి కోసం సేవ చేయడానికి పదవులే ముఖ్యం కాదని పదవి ఉన్నా లేకున్నా సేవ చేయడమే నా లక్ష్యమని వెల్దుర్తి మేజర్ పంచాయతీ మండల కేంద్రంలో యువకులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన యువ నాయకుడు పాంబండ శేఖర్. ప్రతి ఆదివారం ప్రతి ఒక్క యువత ఆటలు, పాటలు, లేదా ఏదైనా నచ్చిన స్థలానికి వెళ్ళడమే ఈరోజుల్లో యువత ఎక్కువ ఇష్టపడుతున్న విషయం. కానీ మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ యువత మాత్రం అందుకు విరుద్ధంగా పనిచేస్తున్నారు. గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. మొన్న జరిగిన సర్పంచ్ ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీ తరఫున నిలబడి ఓడిన యువకుడు పాంబండ శేఖర్,కొందరు గ్రామ యువత ,అలాగే వార్డు సభ్యులతో కలిసి గ్రామాన్ని శుభ్రం చేసుకోవడం ముఖ్యమైన పనిగా ఎంచుకున్నారు. సర్పంచ్ గా తను ఓడిపోయిన తన గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని గ్రామంలో స్వచ్ఛ భరత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అలాగే తాను నిలబెట్టిన వార్డు మెంబర్లు అధిక సంఖ్యలో గెలిచి గ్రామ ఉపసర్పంచ్ కూడా అదే పార్టీ చెందిన వ్యక్తి ఉండడంతో ఎలాగైనా తన గ్రామాన్ని గ్రామంలోని వార్డులను స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అందరం కలిసి పనిచేస్తామని తెలిపారు. ఒకవైపు గ్రామ ఉపసర్పంచ్, అలాగే గ్రామంలోని యువకులు మండల కేంద్రంలో గల ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలలో, అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందర, ప్రధాన రహదారుల వెంట యువత తో కలిసి ఈరోజు ఉదయం నుండే గ్రామంలోని కాలనీలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కమ్మరి శ్రవణ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు





కల్పించడంలో ఎప్పుడూ ముందే ఉంటామని నిరంతరం ప్రజాసేవ చేయడానికి మమ్మల్ని ఎన్నుకున్న గ్రామస్తులకు రుణపడి ఉంటామని , గ్రామంలోని యువత అందరూ కలిసి గ్రామాన్ని శుభ్రపరచుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, యువ నాయకులు పాంబండ శేఖర్, వార్డు సభ్యులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్న యువత

**తూప్రాన్ జనవరి 18 సిరి న్యూస్ :** తూప్రాన్ మండలంలోని వెంకటరత్నాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఆదివారం రోజు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాసంలో మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటరత్నాపూర్ గ్రామానికి చెందిన పదిమంది యువకులు ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పథకాలు సబ్సిడీ వంటి పనులను గమనిస్తూ యువత పార్టీ ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తున్న పద్ధతిని గ్రహించి పార్టీలో చేరుతున్నారని ఉచిత బస్సు ప్రయాణం ఇందిరమ్మ ఇల్లు గృహ జ్యోతి వ్యవసాయ పనిముట్లు కొత్త పింఛన్లు కొత్త రేషన్ కార్డులు గ్యాస్ సబ్సిడీ ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులో వచ్చాయి కాబట్టి యువత ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మైపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకటరత్నాపూర్ గ్రామ యువకులు.



# శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో 'సట్టేడు వారాల' జాతర ఉత్సవాలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే



**శివ్వంపేట, జనవరి 18(సిరి న్యూస్):** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని సికింద్లపూర్ స్వయంభువుగా వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో 'సట్టేడు వారాల' జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సంక్రాంతి నుంచి ఉగాది వరకు మూడు నెలల పాటు ప్రతి ఆదివారం ఈ వేడుకలు జరగనున్నాయి. తొలి ఆదివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై ఉన్న దేవా లయానికి భక్తులు కాళినడకన చేరుకొని స్వామివారిని ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు, తలనీలాలు సమర్పించారు. కింద దేవాలయంలో స్వామివారిని అభిషేకం, అర్చనలతో పాటు లక్ష్మీనరసింహ్మా స్వామి వారి కల్యాణం, వ్రత మండపంలో సమూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి,ఆలయం పక్కన ఉన్న గుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.క్యూలైన్ల వద్ద భక్తులను ఎట్లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తునం అని ఆలయాల ప్రధాన అర్చకుడు. దనుంజయ శర్మ ఈవో శశిధర్ తెలిపారు.

# ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బోరు వేయించిన సర్పంచ్!!

- కేతవత్ లక్ష్మీ దుర్గ్య నాయక్!!
- పుష్కలంగా నీరు పడటంతో సంతోషించిన గ్రామస్తులు!!



**శివంపేట్ జనవరి 18 ( సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ పరిధిలోని థౌర్య తాండ లో శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయం గుడి దగర బోరు వేయిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం భీమ్లా తాండ సర్పంచ్ కేతావత్ లక్ష్మీ దుర్గ్య నాయక్ ఆధ్వర్యంలో సుమారు 60,000/-రూపాయలతో బోర్ వేయించి మాట నిలబెట్టుకోవడం జరిగింది . ఈ బోరులో నీరు పుష్కలంగా పడడంతో గ్రామస్తులు సంతోషించారు. ఈ కార్యక్రమంలో భీమ్లా తాండ సర్పంచ్ లక్ష్మి దుర్గ్య నాయక్ ఉపసర్పంచ్ కంసా వెంకటేష్ నాయక్ వార్డ్ మెంబర్ నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు నాయక్,తుకారాం నాయక్ సీనియర్ నాయకులు గేమ్స్ సింగ్ నాయక్ నాజం,పాతూలోత్ విజేష్, వినోద్,పి.భాస్కర్,సుధాకర్ కిషన్,మీట్య,వినేష్,తాండ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు!

- **భక్తులకు అన్నదానం నిర్వహించిన పబ్బ స్వరూప రాణి రమేష్ గుప్త కుటుంబ సభ్యులు.!!**
- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!!**

**శివంపేట్ జనవరి 18 ( సిరి న్యూస్):** శివ్వంపేట మండల కేంద్రంలో కొలువై వెలసిన భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో మాఘ అమావాస్య కావడంతో దేశ నలు మూలల నుంచి పలు రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున రావడంతో భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. మాఘా అమావాస్య సందర్భంగా భగలాముఖి శక్తిపీఠం ఆలయంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, మరియు వామన శర్మ వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో గల యాగశాలలో ప్రత్యేక యజ్ఞం నిర్వహించి భగలాము ఖి అమ్మవారికి అర్చన మహా మంత్ర హవనం మహా పూజ విశేషపూజలు పంచామృతాలతో అభిషేకం ఆ రిద్రార్చన హవనం, పూర్ణాహుతితో పూజలు ముగిం చారు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశామని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ మరియు వామన శర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో నేను బాగుండకున్న పరవాలేదు కానీ ఇంకొకరు బాగుండకుంటే బాగుండని చెడు కోరే మన శత్రువులు ఉన్నారని శివ్వంపేట భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు వారి శత్రువుల నాలుకలు పట్టుకొని శత్రువు యొక్క చెడు మాటలను మనకు నష్టం కలిగించే మాటలను స్తంభింపజేసి భక్తులకు ఎలాంటి ప్రతి బాధలు కలగకుండా వాటిని తొలగింపజేసే శత్రుకారిని స్తంభ దేవత శ్రీ భగలాముఖి అమ్మవారిని భగలాముఖి వ్యవస్థాపకులు ట్రస్ట్ అధ్యక్షులు బగలాముఖి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ అన్నారు. అమ్మవారిని దర్శించిన భాగ్యం వల్ల కలిగే మోక్ష ఫలితాలను పుణ్యఫలితాలను భక్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పబ్బ స్వరూపారాణి రమేష్ గుప్తా కుటుంబ సభ్యులు**

భగలాముఖి శక్తి పీఠం స్థలదాత పబ్బ రమేష్ గుప్తా తల్లిదండ్రులు పబ్బ రామమ్మ అంజయ్య గుప్త జ్ఞాపకార్థం ప్రతి అమావాస్య రోజు న ట్రస్ట్ సభ్యులు శివ్వంపేట మాజీ



జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని బగలాముఖి అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రతి అమావాస్యకు ఇక్కడ అన్నదాన కార్యక్రమం ఉంటుందని మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ , మరియు గ్రామపంచాయతీ పాలక వర్గం సభ్యులు,పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం

- **ఇళ్లపై పడిన 11 కెవి విద్యుత్ వైర్..**
- **గృహాలపై 11 కెవి విద్యుత్ లైన్ తొలగించాలి**



**నర్సాపూర్ జనవరి 18 (సిరి న్యూస్):** ఆవంచ గ్రామం లో 11 కేవీ వైర్ ఇండ్ల పై ఉండడంతో గ్రామస్తులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉండాల్సి వస్తుందని అంటున్నారు ఆవంచ గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర నుండి దుర్గమ్మ గడ్డ వరకు 11 కెవి లైన్ ఇళ్ల పై ఉండడంతో ఆ ఇంట్లో నివసిస్తున్న ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయాందోళనతో బతుకు కొనసాగిస్తున్నారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఇండ్ల పై నుండి ఉన్న 11 కెవి విద్యుత్ వైర్ ఒకేసారి పెద్ద శబ్దాలతో తెగి కింద పడింది. నిత్యం అక్కడ గ్రామస్తులు ఉంటారు. కానీ ఆ సమయంలో జనం లేకపోవడంతో తీవ్ర ప్రమాదం తప్పింది. ఇలాంటి ప్రమాదకరమైన 11 కెవి లైన్ ను గ్రామ మధ్యలో,ఇండ్ల పై లేకుండా అధికారులకు చొరవ తీసుకొని11కెవి లైన్ ను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గుండె పోటుతో

## ఆర్టీసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ కొత్త వెంకట్ రెడ్డి మృతి



**మెదక్ జనవరి 18 సిరి న్యూస్:** ఆర్టిసి జూబ్లి బస్ డిపో డిప్యూటీ జనరల్ మేనేజర్ కొత్త వెంకట్ రెడ్డి 60 గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు.ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఉమ్మడి మెదక్ జిల్లా దుబ్బాక మండలం పోతారం గ్రామానికి చెందిన కొత్త వెంకట్ రెడ్డి మెదక్ ,సంగారెడ్డి ఆర్టిసీ డిపోల్లో గతంలోవిధులుని ర్వహించారు. మృతునికి భార్య మంజులతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.వచ్చే ఏప్రిల్ లో వెంకట్ రెడ్డి రిటైర్మెంట్ ఉంది. వారం రోజుల క్రితం వెంకట రెడ్డి కి గుండె పోటు రావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం వెంకట్ రెడ్డి మృతి చెందారు.

**కొత్త ప్రభాకరరెడ్డి రెడ్డి నివాళులు...**

వెంకట్ రెడ్డి మరణ వార్త తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకరరెడ్డి రెడ్డి హైదరాబాద్ లోని మల్కాజిగిరి నివాసానికి చేరుకొని నివాళులు అర్పించారు. ఆర్టీసీ కార్మిక విభాగం నేతలు రాధాకిషన్ రావు,పి ఎస్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. నేడు అంత్యక్రియలు హైదరాబాద్ లోని వెంకట్ రెడ్డి నివాసం సమీపంలోని మల్కాజీ గిరి స్మశాన వాటికలో అంత్యక్రియలు జరగనున్నయని వెంకట్ రెడ్డి సోదరులు జీవన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి లు తెలిపారు.

# గ్రామస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసిన గ్రామ సర్పంచ్!

- **చింతల విజయ వెంకట్రాంరెడ్డి!!**

**శివంపేట జనవరి 18 ( సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో గ్రామ స్థాయి క్రికెట్ పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు గ్రామ సర్పంచ్ చింతల విజయవెంకటరామిరెడ్డి మరియు శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి బహుమతులు అందజేశారు. విజేతల వివరాలుప్రథమ విజేత టోపీతో పాటు 5,000 నగదుబహుమతి.ద్వితీయ విజేత: టోపీతో పాటు 3,000



నగదు బహుమతి. తృతీయ విజేత ట్రోఫీతో పాటు 1,000 నగదు బహుమతి. చతుర్ధ విజేత ట్రోఫీతో పాటు 1,000 నగదు బహుమతి. పంచమ విజేత ట్రోఫీతో పాటు 1,000 నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆకుల నవీన్,



పిఎసిఎస్ సీఈవో గొల్ల మధుయాదవ్, గొల్ల యాదగిరి, గుణాల రాములు గౌడ్, టేకుల పల్లి రవీందర్ రెడ్డి, గొల్ల యాదగిరి, కుల్ల వెంకటేష్,గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామస్తులు అన్నారు.